19న తిరుపతి కలెక్టరేట్‌లో యూనియన్ బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచిని శ్రీ పద్మావతి నిలయం కలెక్టరేట్‌నందు 19న ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జేసీ డికె బాలాజీ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుభాష్‌తో కలిసి సత్యనారాయణ పూజ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి రాంప్రసాద్, శ్రీనివాస్ డిప్యూటీ రీజనల్ హెడ్, నగేష్ కుమార్ చీఫ్ మేనేజర్, మణి ప్రశాంత్ మేనేజర్, కార్తిక్ కుమార్ రావు బ్రాంచ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు

భానుడి భగభగలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు సోమవారం జారీ చేసింది. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, నగర పాలక సంస్థ కమిషనర్లు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. శీతల పానీయాలు ఎక్కువ తీసుకోవాలని ఎండవేడి అధికంగా ఉన్న సమయాల్లో బయట తిరగరాదని సూచిస్తున్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన చిత్తూరులో 39 సెంటిగ్రేడ్ల ఉష్ణోగ్రత నమోదైంది. మండుతున్న ఎండలతో నగర వాసులు మధ్యాహ్న సమయంలో ఇండ్లకే పరిమితం కావడంతో నగరంలోని ప్రధాన రోడ్లు బోసిపోయి కనిపించాయి.

అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

మంగళ, బుధవారాల్లో 42 నుండి 45 సెంటిగ్రేడ్ల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశముంది. విపత్తుల నిర్వహణశాఖ అంచనా మేరకు మంగళవారం రాష్ట్రంలోని 136 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 173 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశముంది. ఎల్లుండి అంటే బుధవారం 153 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 132 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఇప్పటికే ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి, మండల అధికారులకు సూచనలు చేసింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వడగాల్పుల కారణంగా వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు,

రానున్న మూడు రోజులు అధిక ఉష్ణోగ్రతలు

బాలింతలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డీహైడ్రేట్ గురికాకుండా రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీరు తీసుకోవడం, చల్లటి ప్రాంతాల్లో ఉండటం వంటి జాగ్రత్తలు పాటించడంతో పాటు ఓఆర్ఎస్, లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు తీసుకోవాలి.

సిబ్బందిని అప్రమత్తం చేశాం

అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యం లో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అప్రమత్తం చేశాం. ఇప్పటికే పిహెచ్‌సి, సిహెచ్‌సి ల పరిధిలో ప్రజలకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాం. అన్ని ప్రభుత్వ వైద్యశాలలతో పాటు 104 వాహనాలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. మంగళ, బుధవారాల్లో అధిక ఉష్ణోగ్ర తలు నమోదు కానున్న నేపథ్యంలో ఎండ వేడి అధికంగా ఉన్న సమయంలో అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు రాకుండా ఇంట్లోనే ఉండటం ఉత్తమం. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తప్పని సరి. కళ్లుతిరగడం, ఉన్నట్లుండి పడిపోవడం, నోటిలో తేమ లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో వైద్యులను సంప్రదించాలి **- డాక్టర్ ప్రకాశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**

భూగర్భ జలాల ఆధారంగా పంటలు

• చిత్తూరులో డేటా సెంటర్ ప్రారంభం • రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్రంలో కొత్త కలెక్టరేట్ వద్ద రూ.1.90 కోట్లతో నిర్మించిన భూగర్భ జల, జలగణన శాఖ జిల్లా డేటా సెంటర్ భవనాన్ని మంత్రి అంబటి రాంబాబు సోమవారం ప్రారంభించారు. డేటా సెంటర్‌ను ప్రారంభోత్సవం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూగర్భ జల, జన గణన శాఖ డేటా సెంటర్‌ను ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 డేటా సెంటర్‌లను నిర్మాణం చేయడం జరుగుతోందని, ఇందులో ఏలూరు, విజయవాడ, చిత్తూరు, విశాఖపట్నంలలో రూ.16 కోట్ల పైనే వెచ్చించి చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఏలూరు, విజయవాడలో డేటా సెంటర్లను ప్రారంభించగా నేడు చిత్తూరులో ప్రారంభించామని త్వరలో విశాఖపట్నంలో ప్రారంభిస్తామని తెలిపారు. భూగర్భ జలాలకు సంబంధించిన వివరాలన్నింటినీ ఈ కేంద్రం నుంచి పొందవచ్చునన్నారు. చిత్తూరు జిల్లాలోని పరిసర ప్రాంతాలలో జీవనదులు లేవని భూగర్భ జలాల మీదే ఆధారపడి వ్యవసాయంతో పాటు తాగునీరు అవసరాలు తీర్చడం జరుగుతున్నదన్నారు. ఈ నేపథ్యంలో భూగర్భ జలాలకు అధిక ప్రాధాన్యత కలదని, కాబట్టి భూగర్భ జలాల స్థాయిలను తెలుసుకొని వీటి ఆధారంగా ఏ ఏ పంటలను పండించుకోవాలనే పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం అవసరమని, ఈ సంబంధింత అంశాలపై ఈ డేటా సెంటర్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించ లేదని వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని దీంతో భూగర్భ జలాలు సమృద్ధిగా కలవని తెలిపారు. కృష్ణ, గోదావరి, పెన్నా, వంశధార నదులు పొంగి పొర్లు తున్నాయని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు చక్కటి వాతావరణం ఈ నాలుగు సంవత్సరాలలో కలదన్నారు. ఈ డేటా సెంటర్‌ను ప్రారంభించడం రైతులకు ఎంతో ఉపయోగకరమనన్నారు. కార్యక్రమంలో భూగర్భ జల శాఖ సంచాలకులు జాన్ సత్యరాజ్, సంయుక్త సంఖ్యలు ఎన్.శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్ ఈ విజయ్ కుమార్ రెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌ఈ రాజ గోపాల్, జిల్లా భూగర్భ జలశాఖ అధికారి గోవర్ధన్ రెడ్డి, ఈఈ మురళి కుమార్, చిత్తూరు ఆర్డీఓ రేణుక, భూగర్భ జల శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డేటా సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

విజ్ఞానాన్ని పంచుతున్న వేసవి శిక్షణా శిబిరం

సైన్సు ప్రయోగాలు చేసి చూపుతున్న జేవీవీ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జన విజ్ఞాన వేదిక, చిత్తూరు కేంద్ర గ్రంథాలయ సంయుక్త ఆధ్వర్యంలో వేసవి వినోద కార్యక్రమం సోమవారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంబరం ఆధ్వర్యంలో మ్యాజిక్ షోను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకాంబరం మూఢనమ్మకాలను పటాపంచలు చేస్తూ బాబాలు చేస్తున్నవి మహిమలు కాదు అందులో సైన్స్ సూత్రాలు దాగి ఉన్నదని నిరూపించారు. విద్యావంతులు సైతం మూఢనమ్మకాల పేరుతో మోసపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో రైమ్స్, వరిగామి వంటివి చేయించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు విజయ్ కుమార్, ఉమాపతి, డిప్యూటీ లైబ్రరియన్ దేవేంద్ర, వేసవి వినోద కార్యక్రమ ఇన్‌ఛార్జ్ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

చదువు ఆవశ్యకతను తెలియజేయాలి: కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడా డ్రాప్ అవుట్స్ ఉండటానికి వీల్లేదని నగర కమిషనర్ జె అరుణ స్పష్టం చేశారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే అంశాలపై సోమవారం నగర పాలక కార్యాలయంలో విద్యాశాఖ, వార్డ్ ఎడ్యుకేషన్ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఏ ఒక్క వార్డు సచివాలయం పరిధిలోనూ బడి మానేసిన, బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలు ఉండరాదన్నారు. వాలంటీర్లు, స్కూల్ హెచ్ఎంలు, అంగన్వాడీ టీచర్లను సమన్వయం చేసుకొని వార్డు పరిధిలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ పాఠశాల/కళాశాలకు వెళ్తున్నారా? లేదా అనే అంశంపై క్షేత్రస్థాయిలో కచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు. ఇదే సమయంలో చదువు ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియచెప్పి బడి మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి మళ్లీ పాఠశాలలో చేర్పించాలన్నారు. బాలికలను పదవ తరగతికే చదువు మాన్పించకుండా, ఇంటర్‌లో చేరేలా ప్రోత్సహించాలని, అవసరమైతే సంక్షేమ శాఖల పరిధిలోని కళాశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈఓ సెల్వరాజ్, వార్డ్ డేటా, విద్య అభివద్ధి కార్యదర్శులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల వసతి గృహంలో ఖాళీల భర్తీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు రెడ్డిగుంట నూతన కలెక్టరేట్ వద్ద ఉన్న విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతి గృహంలోని ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థులను నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత భోజనం, వసతి, ప్రభుత్వం అందించే ఇతర అన్ని రకాల వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. 3వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 9440990698 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రెజ్లర్లను వేధించిన మంత్రిని అరెస్టు చేయాలి

ఆర్డీఓ కార్యాలయం ఎదుట మంత్రిని అరెస్ట్ చేయాలని నిరసన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: దేశానికి క్రీడలలో కీర్తిని తెచ్చే క్రీడాకారులను వేధించిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ సోమవారం డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు చేస్తున్న నిరసనకు మద్దతుగా ఐఎఫ్‌టియు, పిఒడబ్ల్యు, ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో చిత్తూరు ఆర్డీఓ ఆఫీస్ వద్ద నిరసన చేపట్టి ఆర్డీవో రేణుకకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మహిళా మల్ల యోధులు క్రీడా పతాకాన్ని రెపరెపలాడించారని వారిపై బిజెపి ఎంపీ లైంగికంగా వేధించడం దారుణమని అన్నారు. మహిళలను వేధించిన బిజెపి ఎంపీ పైన ఎందుకు కేసు నమోదు చేసి అరెస్టు చేయలేదని ఆయన నిలదీశారు. ఈ దేశ ప్రతిష్టను పెంచిన మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గృహ ప్రవేశాల లక్ష్యం వారంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం, స్పందన, గహ నిర్మాణ పురోగతిపై డిఇలు, డ్వామాపై ఎపిఒలు, డిఆర్‌డిఎ లకు ఎపిఎంలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతిపై పిఆర్‌డిఇలు, ఈఈ లు, నాడు-నేడు పై సంబంధింత అధికారులతో సంబంధింత అంశాలపై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్‌లు, ఎంపిడిఒఎ పి ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి పని చేయాలని, స్పందన కార్యక్రమంలో భాగంగా అందిన అర్జీలను సకాలంలో నిర్ణీత గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలన్నారు.. నాణ్యమైన సేవల ను సంతప్తి స్థాయి లో పరిష్కరించడం దిశగా అధికారులు కషి చేయాలన్నారు. జిల్లాలో గహ నిర్మాణ పురోగతికి సంబంధించి సామూహిక గహప్రవేశాలలో భాగంగావారాంతపు లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలోత్వరిత గతిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని,ఆర్ ఎల్ స్థాయి లో ఉన్న గహాలు పూర్తి కావాలని, ఇందుకు స్వయం సహాయక సంఘాలమహిళలకుఅవసరమైన రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలోని బిసి, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ వసతి గహాలలో మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యమునకు సంబంధించిన ఎటువంటి మరమ్మతులు ఉన్నా ఎంపీడిఓ లు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని మరమ్మత్తులను ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఎపిక్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయడంలో తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, ఈ ప్రక్రియలో వెనుకబడిన మండలాల తహసీల్దార్లు బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకొని ఈ అనుసంధాన ప్రకియ ను మరియు పెండింగ్ లో ఉన్న క్లైయిమ్ లు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు అయిన గ్రామసచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలనన్నారు. జాబ్ కార్డు కలిగి ఉన్న వారికి ఉపాధి హామీ పనులు కల్పించాలని,ఉపాధి హామీ పనులలో భాగంగా మండలాల కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. నాడు -నేడు పనులకు సంబంధించి 10 కంపోనెంట్ లలో పనులు ప్రారంభం అయిన చోట పను లలో పురోగతి ఖచ్చితంగా ఉండాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, హౌసింగ్ పిడి పద్మనాభం, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, ఇరిగేషన్, పిఆర్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ లు విజయ్ కుమార్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, దేవానందం,డిఆర్‌డిఎ, మెప్మా, డ్వామా పిడిలు తులసి, రాధమ్మ, గంగా భవానీ, సమగ్ర శిక్ష ఎ పిసి వెంకట రమణా రెడ్డి, డిఇఓ విజయేంద్ర రావ్, సంక్షేమ శాఖల అధికారులు రాజ్య లక్ష్మీ, నరసింహం, మూర్తి, చిన్నారెడ్డి, ఇతర సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అధికార్లతో సమీక్షిస్తున్న కలెక్టర్ షన్మోహన్

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నవోదయ విద్యాలయం పలసపల్లి, అన్నమయ్య జిల్లాలో 2023-24విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి, కామర్స్ నందు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరతున్నట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చిన్నయ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 30వ తేది ప్రవేశ పరీక్ష ఉంటుందని ఇతర వివరాలను ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

శ్రీసిటీని సందర్శించిన పుదుచ్చేరి పరిశ్రమల కార్యదర్శి

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

పుదుచ్చేరి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి , కమీషనర్ పి.జవహర్, ఇతర సీనియర్ అధికారుల బందం సోమవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల పర్యావరణ వ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రోత్సాహకాల గురించి వివరించారు.

శ్రీసిటీ ఎండీతో చర్చల సందర్భంగా శ్రీసిటీ భూసేకరణ ప్రక్రియ, భూమి అభివద్ధి, మౌళిక సదుపాయాల అభివద్ధి, భూమి లీజింగ్ నమూనాలు, అభివద్ధి సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, నైపుణ్యాభివద్ధి శిక్షణ చర్యలు ఇతర వివిధ అంశాలపై ఆసక్తిని కనబరిచారు. అనంతరం పారిశ్రామికవాడలో పర్యటించి మౌళిక వసతులను పరిశీలించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ వాణిజ్యం, పరిశ్రమలు, విద్య, ఓడరేవులు, హౌసింగ్ తదితర విభిన్న రంగాలలో అపారమైన అనుభవం ఉన్న పుదుచ్చేరి ఉన్నతాధికారులలో ఒకరైన జవహర్ కి ఆహ్వానం పలకడం గౌరవంగా భావిస్తున్నాము అన్నారు. ఆయన అభిప్రాయాలు, సూచనలు శ్రీసిటీ అభివద్ధికి మరింత ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు. ఈ పర్యటనలో పుదుచ్చేరి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టర్, పిఐపిడిఐసి , ఎండీ రుద్ర గౌడ్, పిఐపిడిఐసి జనరల్ మేనేజర్ సురేష్ రాజ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ధన గోవింద్ పాల్గొన్నారు.

'ఏపీలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం'

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లతో అధికారంలోకి వస్తుందని మాజీ కేంద్ర మంత్రి డాక్టరు చింతా మోహన్ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సోమవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలతో అందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, 2024లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో దళితులు, బలిజలు, కాపులు కలిసికట్టుగా అధికారాన్ని పంచుకుందామని పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాలు కాపు, బలిజలు, రెండున్నర సంవత్సరాలు దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానాన్ని తాను ఒప్పిస్తానన్నారు. ధర్మాన్ని కాపాడాల్సిన టిటిడి అధర్మంగా వ్యవహరిస్తోందన్నారు. పారిశుద్ధ కార్మికులు జీతాలు పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ఒక ఫ్లోర్‌కు రెండున్నరలక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్ పరిధిలో 800 మంది కార్మికులు పని చేస్తుంటే అందులో 300 మందిని అధికారులు తమ ఇళ్లలో పనికి వాడుకుంటున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా టిటిడి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, రుయా ఆసుపత్రి, తిరుపతిలోని ఏడు యూనివర్శిటీలలో పని చేసే కార్మికులకు ప్రతి నెలా 20వేల వేతనం చెల్లించాలని డిమాండు చేశారు. నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, పూతలపట్టు ప్రభాకర్, మించల తేజోవతి, శాంతి యాదవ్, సుబ్బలక్ష్మీ, మునిశోభ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కంటి వెలుగును సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వైఎస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, డిఎం అండ్ హెచ్‌ఒ డా. ప్రకాశంతో కలిసి కంటివెలుగు టీమ్ సభ్యులతో సమావేశమై ఈ కార్యక్రమ అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సర్జరీలు నిర్వహించేందుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మెరుగ్గా వైద్యసేవలు అందించేందుకు కషి చేయాలన్నారు.

వెలుగు టీమ్ సభ్యులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

స్పందనకు 294 అర్జీలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన డిఆర్‌ఒ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 294 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 200, హౌసింగ్ శాఖ 5, నగర పాలక సంస్థ 4, ఆర్అండ్‌బి 1, ఎస్‌ఇ ఇరిగేషన్ 1, నేషనల్ హైవే 1, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వద్ధుల సంక్షేమ శాఖ 1, ఎండోమెంట్ 1, మైన్స్ శాఖ 1, హార్టి కల్చరల్ 1, డిపిఒ 3, పోలీసు శాఖ 2, విద్యాశాఖ 2, వైద్య, ఆరోగ్య శాఖ 2, ఎస్‌ఇ గ్రామీణ నీటి సరఫరా 1, పింఛన్లు, రేషన్ కార్డ్స్ 68, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఒకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా డిఆర్‌ఒ, జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేగంగా 'స్పందన' వినతుల పరిష్కారం

అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ జె అరుణ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించే వినుతులను ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. గతవారం అందిన వినుతులపై సమీక్షించారు. సోమ వారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనూ-2, టౌన్ ప్లానింగ్-2, పారిశుద్ధ్య విభాగం ఒకటి చొప్పున మొత్తం 5 వినతులు అందాయి. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్‌ఓ డా.లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు గిట్టుబాటు కూలి ఇవ్వాలి

పాదిరికుప్పం గ్రామస్తులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఎండను సైతం లెక్కచేయక కష్టపడుతున్న ఉపాధి హామీ కూలీలకు గిట్టుబాటు కూలి కల్పించాలని మండల పరిధిలోని పాదిరికుప్పం గ్రామస్తులు ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనం కోసం ఉపాధిహామీ పనులను నమ్ముకుని చేతులు కాయలు కాసేలా పనులు చేస్తున్నా గిట్టుబాటు లేదని ఆరోపించారు. ఉపాధి కూలీలకు కనీసం వసతులు కల్పించడం కూడా కరువైందన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎంత కష్టపడినా తగిన ఫలితం లేదని మహిళలు వాపోయారు. టెక్నికల్ అసిస్టెంట్ నిర్లక్ష్యంతో కొలతలు తీయడంతో కష్టానికి తగిన కూలి రావడం లేదన్నారు. అదే పక్క గ్రామంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న వారికి మాత్రం గిట్టుబాటు కల్పించి తమకు మాత్రం తక్కువ కూలి వచ్చేలా చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని, అలాగే అవగాహన లేని ఫీల్డు అసిస్టెంట్‌ను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. కనీసం ఉపాధిహామీ పనులకు రాని వారికి కూడా మస్టర్లు వేస్తున్నారని, పనులు చేసే వారికి వారానికి రూ.200 నుంచి 300 వరకు వస్తోందని, పనులకు రాకుండా మస్టర్లో పేర్లున్న వారికి మాత్రం రూ.వేలు ఎలా వస్తోందని అధికారులను ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులకు రాకుండా మస్టర్లో పేర్లున్న వారిని వెంటనే తొలగించాలని, అదే విధంగా ఇలాంటి అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బందిని తొలగించాలని కోరారు.

కొలతల్లో ఎక్కడా అవకతవకలు లేవు

ఉపాధి కూలీలు చేపట్టిన పనుల్లో ఎక్కడా అవకతవకలు లేవు. ఉన్నది ఉన్నట్లు కొలతలు తీశాను. కూలీలు సమయపాలన పాటించక పోవడంతో కూలీలకు గిట్టుబాటు కలగ లేదు-**మురుగేష్, టెక్నికల్ అసిస్టెంట్, కార్వేటినగరం**

తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

ఉపాధి హామీ పనుల్లో అవక తవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ మోహన మురళీ, ఏపీఓ జాహ్నవి నిరసకారులకు హామీ ఇచ్చారు. నిర్లక్ష్యంగా కొలతలు తీసినట్లు పనులకు, రాకుండా ఉన్న వారికి తప్పుడు మస్టర్లు సృష్టించినట్లు విచారణలో తేలితే సంబంధిత సిబ్బంధులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో నిరసనకారులు వెనుదిరిగారు **- ఎంపిడిఓ మోహన మురళీ**

గంగమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలో జరుగుతున్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం వేద పండితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దంపతులు అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట గంగమ్మ గుడి ఆలయ ఛైర్మన్ నరేష్ కుమార్, కమిటీ డైరెక్టర్లు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-యాదమరి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూచించిన మేరకు ట్రైనీ కలెక్టర్ చాలీస్ మెడల్‌తో ఎంతమంది గర్భిణులకు రక్త పరీక్షలు చేశారన్న విషయాన్ని మెడికల్ ఆఫీసర్‌ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌ను తనిఖీ చేసి అక్కడ చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆ దిశగా మీరు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ట్రైనీ కలెక్టర్ కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఓ రమేష్ రెడ్డి, యాదమరి వైద్యాధికారిణి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో విద్య పిల్లలకు అర్థమయ్యేలా బోధన కలదని, ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విద్యను నేర్పించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కలరని, పిల్లలను మొదటి తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకోవాలని కోరారు. అనంతరం ఒకటవ తరగతిలో పిల్లలను చేర్చు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఆర్‌పి సుశీల, ఉపాధ్యాయులు ఉష, నవీన్ పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-పెనుమూరు: మండలంలోని ఎర్రమట్టి పల్లెలో పది రోజుల క్రితం తాటిపాకులపల్లె పంచాయతీ ఎర్రమట్టిపల్లె ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పి.ధనుష్, అతని తండ్రి పి.సెల్వరాజ్ ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఆ కుటుంబానికి మండల విద్యాశాఖ, పలువురు టీచర్లు రూ.43,086 లు సోమవారం ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎన్.రుసేంద్ర బాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఎర్రమట్టి పల్లె పాఠశాల ఉపాధ్యాయులు చిట్టిబాబు, కోదండ రెడ్డి, విజయకుమార్, సీఆర్పీలు పాల్గొన్నారు.

నేడు ద్విచక్రవాహనాల వేలం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉదయం 10.30 గంటలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో ముందస్తు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సీఐ పేర్కొన్నారు.

నగరి: మున్సిపాలిటీ పరిధిలోని చింతలపట్టడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసి వాహనాల వేలం మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు సిఐ వర్ధనదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు జీఎస్టీ నంబర్ కలిగి ఉంటే ముందుగా పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

సింహవాహనంపై వేణుగోపాలుడి విహారం

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు సోమవారం ఉదయం సింహ వాహనంపై వేణుగోపాలుడు, రాత్రి కాళసర్పంపై నత్యవేణు గోపాలుడుగా ముత్యపు పందిరి వాహనంపై భక్తులను అనుగ్రహించారు. తెల్లవారు జామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అభిషేకం, శుద్ధి, తోమాల, అర్చన జరిపి తొలిగంటలో నైవేద్యం సమర్పించారు. ఉదయం 7.30 గంటలకు వేద నరసింహ అవతారంలో స్వామి సింహవాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. సాయంత్రం శ్రీకష్ణ అవతారంలోని శ్రీవేణుగోపాలునికి ఆలయ ఆవరణంలోని ఊంజల్ మండపంలో టీటీడీ బందం గాత్ర కచ్చేరితో కనుల పండువగా ఊంజల్ సేవ నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి రుక్మిణీ సత్యభామ సమేతుడై శ్రీవేణుగోపాలుడు ముత్యపు పందిరి వాహనంపై కొలువుదీరి చిన్నారుల కోలాటాలు, మహిళల చెక్కభజనల, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా పురవీధుల్లో ఊరేగారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ మోహన్, రమేష్ బాబు, ఆలయ అధికారి సూపరింటెండెంట్ సురేష్ కుమార్, కంకణభట్టు గోపాలాచార్యులు, నారాయణదాసరి కిరణ్ భట్టాచార్యులు, సుందరవరదాచార్యులు, టీటీడీ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పరిశీలన

ప్రజాశక్తి-వి.కోట: మండల కేంద్రమైన వి.కోటలో ఇదివరకే స్టాక్ పాయింట్‌కు ఇచ్చిన జగనన్న విద్యాకానుకలోని యూనిఫాం, షూస్, బెల్ట్‌లు, డిక్షనరీలు, పాఠ్యపుస్తకాలు మొదలైన వాటిని సోమవారం రాష్ట్ర స్థాయి అధికారి గీతా, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి గుణశేఖర్ రెడ్డిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వస్తువులను ఏ విధంగా సిద్ధంగా ఉంచారో పరిశీలించి వారు సంతప్తి వ్యక్తం చేశారు. కంపెనీలు సరఫరా చేసిన షూస్‌లోని వివిధ సైజులను కొలిచి నిబంధనల ప్రకారం పిల్లలకు అనుకూలం గా ఉన్నాయా లేదా అని దాదాపు 30 మందికి వేసి పరిశీలించారు. వస్తువుల నాణ్యతను పరిశీలించారు. రాబోవు రోజుల్లోనే బ్యాగులు, నోట్ బుక్స్, తక్కిన పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేస్తామన్నారు. తర్వాత పాఠశాలల వారీగా ఒక్కసారిగా మొత్తం సామాగ్రిని ఏ విధంగా సరఫరా చేయాలో వివిధ సూచనలు ఇస్తూ సమగ్ర శిక్ష సిబ్బందిని అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

టెంకాయపై గంగమ్మ చిత్రం

ప్రజాశక్తి-యాదమరి: గంగమ్మ జాతర సందర్భంగా యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ట్ మాస్టర్ కే దామోదర ఆచారి భక్తిశ్రద్ధలతో గంగమ్మ చిత్రాన్ని టెంకాయపై చిత్రీకరించారు. దేవుడి పూజలో టెంకాయ ప్రముఖ పాత్ర వహిస్తుంది. తిరుపతి గంగమ్మ జాతర రాష్ట్ర పండుగగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిదప నిర్వహించు జాతర కావడంతో ఎంతో వైవిధ్యంగా గంగమ్మను టెంకాయపై చిత్రించడం జరిగిందని, టెంకాయ లోని కొబ్బరి కల్మషం లేని మనసుకు చిహ్నం అని ఆయన తెలిపారు.

సంఘీభావ యాత్రను అడ్డుకున్న పోలీసులు

భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్ - మండుటెండలో ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

ప్రజాశక్తి-సోమల: నారా లోకేష్ యువగళం పేరుతో వంద రోజులు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావ యాత్ర చేయాలని ఆ పార్టీ వర్గాలు నిర్ణయించడంతో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ చల్లాబాబు, నియోజకవర్గస్థాయి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మండల కేంద్రమైన సోమల సమీపంలోని సదుం రోడ్డులోని కనం వద్ద సంఘీభావ యాత్ర చేసేందుకు ఉదయం 9 గంటలకు తరలిరాగా పోలీసులు సంఘీభావ యాత్ర చేయడానికి అనుమతి లేదంటూ అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చల్లా బాబు రోడ్డుపై బైఠాయించి సంఘీభావ యాత్రకు అడ్డుతొలగి పోలీసులు సహకరించాలని మంత్రి అండదండలతో పోలీసులు సంఘీభావ యాత్రను అడ్డుకొని తమను ఇబ్బందుల పాలు గురిచేస్తున్నారని వీటన్నిటికీ త్వరలోనే సమాధానం చెబుతామని చల్లా బాబు ఆగ్రహంగా మాట్లాడారు. దీంతో పరిస్థితి రాను రాను తీవ్రం కావడంతో నియోజకవర్గంలో ఇతర ప్రాంతాల నుండి సీఐలు, డీఎస్పీలు భారీ సంఖ్యలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. చివరకు మరొక రోజు అనుమతి తీసుకుని పాదయాత్ర చేసుకోవచ్చని పోలీసులు తెలపడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘీభావ యాత్రను నిలిపివేసి వెనుతిరిగారు. కాగా ఉన్నట్టుండి రోడ్డుపై తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బైఠాయించి రాకపోకలు నిలిచిపోవడంతో తిరుపతి నుండి పుంగనూరుకు సోమల నుండి సగం వైపుకు వెళ్లే బస్సులు ఇతర వాహనాలు రోడ్డుపై భారీగా నిలిచిపోయాయి. మండుటెండలో కనీసం నీరు దొరికే ప్రాంతం కాకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తేజస్వినికి అభినందనలు

ప్రజాశక్తి-పలమనేరు: నియోజకవర్గంలోని గంగవరం మండలం కంచి రెడ్డి పల్లికి చెందిన విద్యార్థిని తేజస్విని ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాలలో 567 మార్కులు సాధించి నిడిగుంట ఉన్నత పాఠశాలలో ప్రథమురాలిగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థినికి కంచిరెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాలలో విద్య నేర్పిన పుష్ప, తులసినాధం నాయుడు జ్ఞాపిక, నగదు పురస్కారంతో తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి కళా మందిరంలో సత్కరించారు. ఈ సందర్భంగా తులసినాధం నాయుడు మాట్లాడుతూ కార్పెంటర్‌గా పని చేసే నారాయణాచారి, స్వర్ణలతల కుమార్తె తేజస్విని 5వ తరగతి వరకు తెలుగు మీడియంలో చదివి, 6వ తరగతి నుండి ఆంగ్ల మాధ్యమంలో చదివి రాణించిందన్నారు.

18న విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఈనెల 18వ తేదీన వెదురుకుప్పం మండలం వైఎస్సార్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి, వ్యక్తిగత కార్యదర్శి ఆనంద రెడ్డి విగ్రహ పనులను పరిశీలించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అతిరథ మహారథులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ పనులను పరిశీలించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి పలు రకాల సలహాలు, సూచనలు కార్యకర్తలకు ఇచ్చారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కుటుంబ సభ్యులు, సీఎం జగన్ అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వైఎస్సార్ డిగ్రీ కళాశాల ఛైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, పుత్తూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మరకల కుప్పం రామయ్య, మాజీ సర్పంచ్ ఢిల్లీ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో రేణుకారెడ్డి



ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా మాజీ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి సతీమణి రేణుకా రెడ్డి సోమవారం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మొదట మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం గంగమ్మను దర్శించుకున్నారు. ఆమె వెంట టిడిపి నాయకులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, మదన్, శ్రీధర్, లోకేష్, సుధాకర్, శీను, గిరిధర్ గోపాల్, మురళి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ దస్తగిరి కథనం మేరకు వివరాలిలా... తమిళనాడులోని పళ్లిపట్టు పట్టణానికి సమీపంలో గల ఈచ్చాంబడి గ్రామానికి చెందిన మునస్వామి కుమారుడు ఎం.సతీష్ కుమార్(22) పళ్లిపట్టు నుంచి పుత్తూరు వైపు ద్విచక్రవాహనంలో అతి వేగంగా దూసుకువచ్చాడు. దీంతో వాహనం తురకమిట్ట వద్ద అదుపు తప్పి చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారికి సమీపంలో ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో వాహనం నడుపుతున్న సతీష్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మతుని తల్లి, బంధువులు, ఈచ్చాంబడి గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని చేతికి ఎదిగిన కుమారుడు మృతి చెందడం చూసి తల్లి బోరున విలపించడంతో ఆ ప్రాంతం శోకసంద్రంగా మారింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

చిచ్చిలి భాస్కర్ రెడ్డి మృతి వైసిపికి తీరని లోటు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డికి చిన్నాన్న అయిన చిచ్చిలి భాస్కర్ రెడ్డి ఆదివారం రాత్రి స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి, రొంపిచెర్ల జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డిలు భాస్కర్ రెడ్డి మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి వైసీపీకి ఎనలేని కషి చేశారని, వారు మన మధ్య లేరు అనే విషయం చాలా బాధాకరమన్నారు. భాస్కర్ రెడ్డి మతి పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు సలీం భాష, భాస్కర్ రెడ్డి, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భవిష్యత్తులో సమస్యలు ఉండవు

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర రీ సర్వేతో రైతులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని తహశీల్దార్ బాబు తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాబు మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతుకు న్యాయం జరగాలంటే సమగ్ర రీ సర్వే బాధ్యతగా చేయాలని సూచించారు. ప్రతి గ్రామ సచివాలయంలో భూ సమస్యలపై వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి తమ వంతు కషి చేయాలని తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధుబాబు, మండల సర్వే కిరణ్ కుమార్, వీఆర్‌ఓలు శ్రీనివాసులు, సాధు, శంకర్, గంగరాజు, రమణయ్య పాల్గొన్నారు.

ప్రాజెక్టు సందర్శనను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లె సమీపంలో 3.5 సిఎంసిల నీటినిల్వతో నిర్మిస్తున్న అతిపెద్ద ప్రాజెక్టును సందర్శించేందుకు బయలుదేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్‌ను సోమల బస్టాండ్ కూడలిలో సోమవారం చౌడేపల్లి పుంగనూరు ఎస్సైలు పోలీసులు చౌడేపల్లి రూరల్ సీఐ అందరూ కలిసి అడ్డుకు న్నారు. దీంతో బస్టాండ్ కూడలిలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసు కుంది. రామచంద్ర యాదవ్ అనుచరులు పోలీసులను ఎందుకు తమను అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. అయితే పోలీసులు మా త్రం వెళ్ళకూడదు అంటూ సమాధానం చెప్పారు. చివరకు ఒకానొక సందర్భంలో పోలీసులు డౌన్ డౌన్ అని రామచంద్ర యాదవ్ అను చరులు గట్టిగా నినాదాలు చేయడంతో వారందరినీ పోలీసులు వారి వాహనాలలో బలవంతంగా ఎక్కించేందుకు ప్రయత్నించారు. దీంతో అంతవరకు కారులోనే కూర్చున్న రామచంద్ర యాదవ్ కారు దిగి రోడ్డుపై బైఠాయించి పోలీసుల నిరంకుశత్వం నశించాలంటూ నినా దాలు చేస్తూ తన అనుచర వర్గంతో బైఠాయించారు. దీంతో పోలీ సులు పరిస్థితిని గమనిస్తూ వస్తున్న ప్రజలను జనాన్ని అక్కడి నుండి పంపించి వేశారు. చివరకు పోలీసులతో చాలాసేపు చర్చలు జరిపిన అనంతరం రామచంద్ర యాదవ్ తిరిగి బయలుదేరి వెళ్లిపోయారు.

యువగళానికి 'వంద'నం

వి.కోటలో తెలుగు తమ్ముళ్ల సంఘీభావ యాత్ర

యాదమరిలో..

ప్రజాశక్తి-వి.కోట: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్రను నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్ ఆధ్వర్యంలో సోమవారం ఈ యాత్రను చేపట్టారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను లాంగ్ బజార్ మీదుగా వ్యవసాయ మార్కెట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 27న కుప్పంలో తమ నాయకుడు లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర 34 నియోజకవర్గాల్లో సాగి సోమవారానికి వంద రోజులు పూర్తి చేసుకున్నదని తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, చౌడప్ప రాంబాబునాయుడు, తోట కనుమ గుణశేఖర్, విశ్వనాథ్, నారాయణ, నారాయణ స్వామి, పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ పురం మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి వెదురుకుప్పం మండలం దేవళంపేట నుంచి ఎస్ఆర్ పురం మండలం డీకే మర్రిపల్లి కమ్మపల్లి కటికపల్లి మీదుగా 49 కొత్తపల్లి మిట్ట వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సంఘీభావ పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో గ్యాస్ రవి, కొత్తపల్లి శంకర్, కటిక పల్లి బాబు నాయుడు, కెయం రవి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కటికపల్లి శేఖర్, గురు ప్రసాద్, జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుప్పం: నియోజకవర్గంలో సోమవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర లక్ష్మీపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి కుప్పం పురవీధుల గుండా కొత్తపేట వరకు నిర్వహించారు.

వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సోమవారం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో సంఘీభావ ర్యాలీకి దేవళంపేట నుంచి కొత్తపల్లిమిట్ట వరకు నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు, లోకనాథరెడ్డి, స్వామిదాసు, చంగల్రాయలు, యాదవ్ రుద్రయ్య నాయుడు, రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

నగరి: సోమవారం గాలి భాను ప్రకాష్ ప్రజాబలంతో యువగళం పాదయాత్రకు 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా పాద యాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మద్దతు పలికారు. గాలి భాను ప్రకాష్ చేపట్టిన పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమంలో నగరి పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, నాయకులు స్టేట్ మైనారిటీ సెల్ ఖాదర్ భాయ్, టిఎన్‌టియుసి జ్యోతి నాయుడు, గుణశేఖర్, వి కె ఎస్ వాసు, రొక్కం బాలాజీ, రూరల్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్రను నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మొరాజీ, రవీ ఆధ్వర్యంలో సోమవారం ఈ యాత్రను చేపట్టారు. యాదమరి మండల కేంద్రం నుండి దలవాయిపల్లి వరకు ఏడు కిలోమీటర్లు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, వినాయక గ్రౌండ్, జిల్లా అధికార ప్రతినిధి వల్లేరు అమర్‌నాథ్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షుడు జయప్రకాష్ నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బోమ్మన్ శ్రీధర్ అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం లోని ఐదు మండలాల టిడిపి నేతలు, కార్యకర్తలు కలిసి యాదమరి మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, CUM J.F.C.M. COURT AT, PUTTUR
O.S. No. 295 / 2022

BETWEEN:-
K. Gnanendra Reddy .... Plaintiff
AND
P. HemaLatha and others .....Defendants

SUMMONS TO DEFENDANTS NO. 1 AND 2 :
D1.P. HemaLatha,
W/o Late P. Balakrishna Reddy,
Hindu, aged about 62 years, House wife,
D2. P. B. Koteshwar,
S/o Late P. Balakrishna Reddy, Hindu, aged about 42 years, Business.
Both are residing at Aggichenupalli Village, Thirumalaiahpalle Post, Vedurukuppam Mandal, Chittoor Dist.

Please take summons that, the above case was filed by plaintiff as against you and some others for recovery of amounts in the above court and the same is posted on 27/06/2023. Hence you are here by directed to attend the above court at about 10.30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date :27/06/2023

G. Raja Reddy, B.Com, L.L.B.,
P. Kumarvel, B.Com, L.L.B.,
Advocates Puttur.